epaper.telugurekhamedia.com
TELUGU REKHA TELUGU DAILY

# తెలుగు రేఖ

సంపుటి : 01 సంచిక : 164 పేజీలు : 4 వెల : రూ. 2.00
తెలుగు దినపత్రిక

గురువారం 14 ఆగస్టు 2025 తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ RNI No.TELTEL/2010/31853




## భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి

- ముటేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి...



- వినియోగదారులకు సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం....
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

2 లో..

**హైదరాబాద్ ఆగస్టు 13 తెలుగురేఖ:**
రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన

## గోల్కొండ కోటను సందర్శించిన సిఎస్

- పంద్రాగస్ట్ ఏర్పాట్లపై సమీక్ష



**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గోల్కొండ కోట్ ముస్తాబు అవుతోంది. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే గోల్కొండ కోటలో నేడు జరిగిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌నురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పరిశీలించారు. అధికారులతో కలిసి ఆయన బుధవారం గోల్కొండకోటను సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు... ప్రమాణాలు పాటించాలి

- ఆయా కంపెనీలపై పీసీబీ అధికారులు తరచూ నిఘా ఉంచాలి
- ప్రజల ఆరోగ్యంపై ఉదాశీనత వద్దు పీసీబీ అధికారులపై మంత్రి ఆగ్రహం

**హైదరాబాద్ ఆగస్టు 13 తెలుగురేఖ:**
రాష్ట్రంలోని పర్యావరణాన్ని పరిరక్షించే ప్రక్రియలో ఫార్మా, డ్రగ్ కంపెనీలు... ప్రమాణాలు పాటించాలని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బుధవారం సెక్రటేరియట్‌లో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫార్మా, బల్క్ డ్రగ్ పరిశ్రమల అనుమతుల విషయంలో అవకతవకలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను మంత్రికి పీసీబీ అధికారులు వివరించారు. సీపీసీబీ(సెంట్రల్ పొల్యూషన్

2 లో..





# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు
- కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు
- గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా


**న్యూఢిల్లీ,ఆగస్ట్13( తెలుగురేఖ):**
సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని..

2 లో..

# ఇకపై ఒక్క రోజులోనే వీసా జారీ

- నిబంధనల సరళ తరం చేసిన కేంద్రం
- అక్రమ వలసదారుల పర్యవేక్షణపై ప్రత్యేక ద్రుష్టి
- వీసా విధానం సులభతరం, అక్రమ వలసదారుల నియంత్రణపై సమీక్ష

**విదేశీ విభాగం ఉన్నతాధికారులతో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశం**



**న్యూఢిల్లీ ఆగస్టు 13 తెలుగురేఖ:**
ఇప్పటి వరకు వీసా జారీ చేయడానికి కొన్ని వారాల సమయం పట్టేది. అన్ని పత్రాలు సమర్పిస్తే ఇకపై ఒక్క రోజులోనే వీసాను పొందే అవకాశాన్ని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనల్లో వెసులు బాటు తీసుకొచ్చింది. అట్లాగే అక్రమ వలసదారులు, గడువు మించి ఉండే విదేశీయులపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేసేందుకు డిస్ట్రిక్ట్ పోలీస్ మాడ్యూల్ (DPM), ఫారినర్స్ ఐడెంటిఫికేషన్ పోర్టల్ (FIP) అనే రెండు కొత్త పోర్టల్స్ ను ప్రారంభించింది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం రోజున న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో విదేశీ విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీసాల విధానాల సరళతరం, ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టుల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయా అంశాల్లో పురోగతిని అధికారులకు కేంద్ర

## జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

- రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు
- భారీ వర్షాలపై ఆయా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ ఆగస్టు 13 తెలుగురేఖ:**
భారీ వర్షాల వలన జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా భారీ వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాల్లో

2 లో..

# గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీ

- విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు
- రెన్యువబుల్ ఎనర్జీలో వ్యయం తగ్గింపే కీలకం
- వినియోగదారులపై టారిఫ్ భారం లేకుండా ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు
- విద్యుత్ సరఫరా, పెట్టుబడులు, ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి ఆగస్టు 13 తెలుగురేఖ:**
గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్ కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కే.విజయానంద్, ఏపీ ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జన జీవనంలోకి

2 లో..

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

- ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా
- డిప్యూటీ సిఎం భట్టికి కెటిఆర్ సవాల్

2 లో..

**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులో

## మంగళగిరిలో ఆర్ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్





2 లో..


## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

- శాంతిభద్రతలు లేవనడానికి జడ్పీటిసి ఎన్నికలే నిదర్శనం
- పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్‌కు సహకరిస్తే ఎలా
- వైకాపా ఏజెంట్లు లేకుండానే ఎన్నికల నిర్వహణ
- ఇంత దిగజారుడు వ్యవహారం ఎక్కడా చూడలేదు
- చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు
- రామాకృష్ణా అనుకుంటూ గడపాల్సిన వయసులో ఇదేనా
- మీడియా సమావేశంలో వైకాపా అధినేత జగన్ విమర్శలు

2 లో..

**అమరావతి,ఆగస్ట్13( తెలుగురేఖ):**
ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.





## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- కృష్ణా నది, బుడమేరులకు వరద ఉధృతి
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

**విజయవాడ,ఆగస్ట్13( తెలుగురేఖ):**
తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల

2 లో..

## భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీఎం సూచించారు. లైసెన్స్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని ప్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని.... కార్యాలయాలు పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో... సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈనెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణ శాఖ ఆయా జిల్లాల్లో ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీరాజ్, రహదారులు, పోలీస్ విభాగాలతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితి గురించి ఆరా తీశారు. భారీ వర్షాలు కురుస్తున్న హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాజీవనానికి ముఖ్యంగా రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఇకపై ఒక్క రోజులోనే వీసా జారీ

మంత్రికి వివరించారు. వీసా విధానాన్ని సులభతరం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో వీసా పొందేందుకు 26 సబ్ కేటగిరీలుండగా వాటిని 22కి కుదించామని, అట్లాగే గతంలో 104 సబ్ కేటగిరీలుంటే 69కి తగ్గించినట్లు వెల్లడించారు. 2024లో జారీ చేసిన మొత్తం వీసాలలో ఈ వీసాల వాటా (e-Visas) వాటా 65.15 శాతం. వీసా విధానాల సులభతరం వల్ల వీసా జారీ సగటు సమయం కొన్ని వారాల నుండి ఒక రోజులోపు తగ్గినట్లు తెలిపారు. ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టు(%×జూ%)ల ఆధునీకరణలో భాగంగా ఆటోమేటెడ్ ట్రావెల్ డాక్యుమెంట్ స్కానింగ్, బయోమెట్రిక్ నమోదు సదుపాయాలను కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. 2014 నాటికి దేశంలో 82 ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టులుండగా, ప్రస్తుతం 114కి (వీటలో 37 ఎయిర్, 37 రోడ్డు, 34 సముద్ర, 6 రైల్వే) పెంచినట్లు వివరించారు. అట్లాగే ఢిల్లి, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, అహ్మదాబాద్‌లలో ఫాస్ట్-ట్రాక్ ఇమ్మిగ్రేషన్ ట్రస్టెడ్ ట్రావెలర్ ప్రోగ్రాం (%ఖీ×-ఘూ%) అమలు చేస్తున్నట్లు పేర్కొన్న అధికారులు ప్రీ-వెరిఫైడ్ ప్రయాణికులు ఈ విమానాశ్రయాల్లో కేవలం ఒకే ఒక్క నిమిషంలోనే ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ పొందవచ్చునని వివరించారు. త్వరలో ఈ సౌకర్యాన్ని కోజికోడ్, లక్నో, తిరువనంతపురం, అమృత్సర్, తిరుచిరాపల్లి, నోయిడా, నవి ముంబై విమానాశ్రయాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 50 లక్షల ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (%ాజ×%) కార్డులు జారీ చేయడంతోపాటు %ాజ×% పోర్టల్‌ను పునరుద్ధరించి మరింత సులభమైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన 6 నిర్దిష్ట మైనారిటీ సమూహాల పౌరసత్వ దరఖాస్తుదారులకు సాయం చేయడానికి "%జూూూ%-2019" మొబైల్ యాప్ అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా అధికారుల పనితీరును అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వీసా, ఇమ్మిగ్రేషన్ విషయంలో ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలను, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సాధారణ ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు.


# రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

భాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు-క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. మృతుడ్ని 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మధుసూదన్‌గా గుర్తించారు. రెండవ ఘటనలో కూలిన చెట్టును ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. భారీ వర్షాల కారణంగా చెట్టు కూలిపోయింది. అటు-వైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొన్నాడు. అక్కడికక్కడే చనిపోయాడు. ఈ సంఘటన లయోలా కాలేజీ దగ్గర జరిగింది. విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణానది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు-ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేట-మాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి- విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

## మంగళగిరిలో ఆర్ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్



**మంగళగిరి ఆగస్టు 13 తెలుగురేఖ:** మంగళగిరి పట్టణం జీఆర్ స్కూల్ రోడ్ లో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య మనవడు ఆర్.రోహిత్ బాబు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు, స్థానిక టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి చేనేత వస్త్రాలను పరిశీలించారు. నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి కోసం చేనేత చీరలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు... ప్రమాణాలు పాటించాలి

కంట్రోల్ బోర్డు)కి అందిన ఫిర్యాదుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో సెక్రటేరియట్‌లో బుధవారం ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. కాగా, ఈ సమావేశానికి హాజరైన అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి, సీఈ రఘు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, వెంకన్న, రవిశంకర్, పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల నుంచి పరిశ్రల ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. కాగా, అనుమతులు లేని, అనుమతుల టైం అయిపోయిన కంపెనీలను ఎన్నిసార్లు రైడ్స్ చేశారో... స్థానికంగా గ్రౌండ్ వాటర్ కలుషితం అవుతున్న స్టేటస్ చెక్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ వాటర్ కలుషితం అయిన ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ నుండి డ్రైవ్ చేపించారా? అంటూ మంత్రి ప్రశ్నలు వేశారు. ఎంతటి వారైనా పర్యావరణ పరిరక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. అవసరం అయితే ప్రభుత్వం తరపున టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆ టాస్క్ ఫోర్స్ కమిటీలో ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక ఐపీఎస్ ఆఫీసర్, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎన్విరాన్మెంటల్ పరిరక్షకులు, సెంట్రల్ పిసిబి అధికారులు కూడా ఇందులో చేర్చి ఉన్నత స్థాయి కమిటీని వేస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఇన్‌స్పెక్షన్ చేస్తున్నట్టు మంత్రి సురేఖకి పీసీబీ మెంబర్ సెక్రటరీ జి. రవి వివరించారు. కంప్యూటరైజ్డ్ ఇన్‌స్పెక్షన్ ప్రక్రియ కూడా చేపడుతున్నట్టు వెల్లడించారు.



జనావాసాలున్న చోట ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు వాటిని స్థానచలనం చేసేందుకు కసరత్తు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఔటర్ రింగు రోడ్డు అవతలనే ఫార్మా కంపెనీలుండాలని చెప్పారని... ఆ మేరకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీల ప్రతినిధులు మంత్రికి వివరించారు. నీటి కలుషితం కాకుండా ఉండేందుకు ఏ చర్యలు తీసుకుంటున్నారో మంత్రికి తెలిపారు. నీటి కలుషితం కావొద్దని... భావి తరాలకు నీటి వనరులను అందజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మంత్రి సురేఖ సూచన చేశారు. పొల్యూషన్ కంట్రోల్ ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని... అందుకు సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. అయితే, చాలా ముఖ్యమైన సమావేశానికి కొన్ని కంపెనీ ప్రతినిధులు రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇంతటి ముఖ్యమైన సమావేశానికి ఆయా కంపెనీలు వారి సంస్థల్లోని చిన్న చితకా ఉద్యోగులను పంపడం సరికాదన్నారు. పర్యావరణ శాఖ మంత్రి అనే ఛైర్ కి గౌరవం ఇవ్వాల్సి అనివార్యత ఉందన్న విషయం గుర్తించాలన్నారు. ఆ విషయాన్ని సదరు కంపెనీల ప్రతినిధులు తెలుసుకోవాలన్నారు. కంపెనీలకు అనుమతుల్లో ఉదాశీనత సరికాదని పీసీబీ అధికారులను హెచ్చరించారు. ఎక్కడైనా ఇష్టారీతిన వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. చౌటుప్పల్ ఏరియా నుంచి పర్యావరణ పరిరక్షణ, నీటి కలుషితం మీద విపరీతమైన ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాటిపై చాలా కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. పర్యావరణ చట్టాల మేరకు పీసీబీకి, రాష్ట్ర ప్రభుత్వంకు అన్ని అధికారులున్నాయన్న విషయం మరిచిపోవద్దన్నారు. నిబంధనలు, ప్రమాణాల మేరకు చర్యలు తీసుకుంటనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. నీటి కలుషితం కూడా తగ్గుతుందని వివరించారు. రెయిన్ వాటర్ ను కలుషితం చేయకూడదన్నారు. గాలి కలుషితం చర్యలు సాధ్యమైనంత తగ్గించాలన్నారు. కలుషితం జరిగి మానవ ఇబ్బందులు జరిగే కంటే ముందు నివారిస్తే మంచిదని మంత్రి పరిశ్రమ ప్రతినిధులు, పీసీబీ అధికారులకు హితవు పలికారు. కరోనా తర్వాత చిన్న చిన్న విషయాలకే మరణాలు సంభవిస్తున్నాయని... అయితే, కరోనా తర్వాత పర్యావరణ పరిరక్షణ మరింత కీలకమైందన్నారు. సిగాచి ఘటన తర్వాత కంపెనీల్లో మరింత భద్రత అవసరమన్న విషయం గుర్తించాలన్నారు. తమ కంపెనీల్లో ఏది ఎలా ఉందో వారికే బాగా తెలుసు అని గుర్తు చేశారు. అందుచేత, సెల్ఫ్ ఇన్స్‌పెక్షన్ చేసుకోవాలన్నారు. పీసీబీ తరఫున కూడా రైడ్స్ జరుగుతాయని అన్నారు.

## గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీ

వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సీఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే అవకాశముందన్న సీఎం అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు. మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చి చెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్ కో వేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్ ను లీజుకు ఇవ్వటం ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం అన్నారు.

**బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గించాలి**

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీటిని తగ్గించేందుకు ఫీడర్లను సమర్థంగా నిర్వహించటంతో పాటు ఆయా కేటగిరీల వారిగా విభజించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ను స్థానికంగానే వినియోగించుకునేలా చేయటం ద్వారా ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించుకునేందుకు ఆస్కారం ఉంటుందని ముఖ్యమంత్రి సూచించారు. ట్రాన్స్ మిషన్ లైన్లను ఆధునీకరించి సరైన నిర్వహణ చేపడితే పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. గతంలో ఎనర్జీ ఆడిటింగ్ ద్వారా విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను వెలుగులోకి తెచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ ఆడిటింగ్ చేపట్టిన తర్వాతే ఉత్పత్తి, సరఫరా, పంపిణీలను సమర్థంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగంపై లోతైన అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రతీ యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80 పైసలకు తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు సెన్సార్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక పరికరాల సాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి అవసరమైన మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆస్కారం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి- ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగిందని.. వ్యవసాయానికి కూడా విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపై స్పందించిన సీఎం విద్యుత్ డిమాండ్ కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలని ఆదేశించారు. కొనుగోళ్లను తగ్గించేందుకు పవర్ స్వాపింగ్ లాంటి విధానాలను అనుసరించాలని సూచించారు.

**విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గాలి**

విద్యుత్ ఉత్పత్తి వ్యయం పై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్ ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యమని తద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్ కు రూ.5-6 మేర వ్యయం అవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. ఏపీలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు.

**సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు వేగవంతం కావాలి**

రాష్ట్రంలో పీఎం- సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలతో పాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్ టాప్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారన్న అంశాన్ని ఎప్పటికప్పుడు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతీ నెలా తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని విద్యుత్ సంస్థలు అందించే పౌర సేవల్ని వాట్సప్ మన మిత్ర ద్వారా అందించాలని పేర్కొన్నారు. ఏపీ జెన్కో థర్మల్ యూనిట్లకు అవసరమైన బొగ్గు సేకరణలోనూ కేంద్ర నుంచి సహకారం కోరాలని సూచించారు. మరోవైపు విద్యుత్ ప్రమాదాలు, లో వోల్టేజి సమస్యలు, లీకేజీలు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని స్పష్టం చేశారు. పాత పడిన విద్యుత్ లైన్లను కూడా ఏఐ ద్వారా విశ్లేషించి వాటిని మార్చాలని సీఎం సూచించారు. దీని కోసం ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ సాంకేతికతను ఉపయోగించాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

చంద్రబాబుకు ఇక ఇవే చివరి ఎన్నికలని,రామాకృష్ణా అనుకుంటూ కాలం గడపాల్సిన వయసులో ఇంత అరాచకమెందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసుల ప్రోద్బలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు- లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే .పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్. నకిలీ ఓటర్లను గుర్తించడం, అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగే వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలుం టాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ -12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ -12 ను పోలీసులు,టిడిపి వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు- లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికలో జరిగాయా?. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. అని ప్రశ్నించారు. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం అంటూ దుయ్యబట్టారు. ఒకప్పుడు బందిపోట్ల పేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారరి విమర్శలు గుప్పించారు. సాక్షాత్తూ పోలీసులు దగ్గరుండి



ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు- వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి.. ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు- వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్ కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు.. ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక జరిగినా ఆ ఊర్లో ప్రజలే అక్కడ ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్ లు మార్చడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడింది. పోలింగ్ బూత్ లకు వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. పులివెందుల ఎన్నికలు ఆరు పంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ ఆరు పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు,కార్యకర్తలు ఈ గ్రామాల్లో పాగా వేశారు. పోలీసులే వారిని ప్రోత్సహించారని జగన్ ఆరోపించారు.

# సంపాదకీయం..

## పార్లమెంట్ సమావేశాలు ఎందుకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది.

ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగించుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జీఎస్టీ, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్ధతి మారాలి.

## కుక్కల తరలింపు తీర్పు పరిశీలిస్తా


**- అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి**




**న్యూఢిల్లీ,ఆగస్ట్13( తెలుగురేఖ):**
కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ (ఉ౹౭)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు


**- కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు**
**- యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు**
**- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు**
**- యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు**



**సిద్దిపేట,ఆగస్ట్13( తెలుగురేఖ):**
యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేడు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు.మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

**- మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం**
**- మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు**




**ఇస్లామాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## ఉచిత బస్సులతో మా బతుకులు రోడ్డున పడతాయి

**- ఆటో డ్రైవర్లు ఆందోళన**

**కర్నూలు,ఆగస్ట్13( తెలుగురేఖ):**
ప్రభుత్వ ఉచిత బస్సు నిర్ణయంతో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న తమ బతుకులు రోడ్డున పడతాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రాణాన్ని ఆటో సంఘాల తరఫున స్వాగతిస్తున్నాం. ఆటో నడిస్తే తప్ప కుటుంబ పోషణ లేదు ప్రభుత్వ విధానం వల్ల ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడతాయి ప్రభుత్వం తమను గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం ఆటోలు ఎక్కేవారు తక్కువ అయ్యారు ప్రభుత్వ నిర్ణయంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతారు. అప్పు చేసి మరి ఫైనాన్స్ తో ఆటోలను




కొనుగోలు చేశామన్నారు. ఉచితం ప్రకటించడం వల్ల మా కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంది జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం వెంటనే మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నాము లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ కు వాహన మిత్ర కింద 15 వేల రూపాయలు భఅతి చెల్లించాలి. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమలు చేయాలి. రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

## కురుస్తున్న వర్షాలకు అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు...

**- అధికారులంతా అప్రమత్తంగా ఉండండి..**
**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**



**జమ్మికుంట, ఆగస్టు 13, తెలుగు రేఖా:**
విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందేనని, హుజురాబాద్ నియోజకవర్గం లోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, అన్నారు. బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్షాకాలం సందర్భంగా అధికారులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే రాష్ట్రం అంతా అతలాకుతలం అవుతుందన్నారు. రానున్న మూడు రోజుల్లో నిస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున హుజురాబాద్ నియోజకవర్గం లో అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి విపత్తునైనా ఎదురుకోవడానికి అదికారులు సిద్ధంగా ఉండాలన్నారు. తాను కూడా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రజలకు అందుబాటులోనే ఉంటానని ఎక్కడ ఏ సమస్య ఉన్న వెంటనే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది తలెత్తిన తనకు సమాచారం అందిస్తే అధికారులను పంపించి వెంటనే రక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వర్షాలతో ఇబ్బందులు తలెత్తితే అవసరమైతే ప్రజలకు సహాయం అందించేందుకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, జరగకుండా చూడాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రజలకు వర్షాల వల్ల ఏ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గం లోని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్పా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లే రైతులు సైతం చాలా జాగ్రత్తగా ఉండాలని, మోటర్లు ఆన్ చేసేటప్పుడు తడిచేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## శ్రీవారికి బంగారు లక్ష్మి కానుక

**- బెంగళూరు భక్తుడి విరాళం**








**తిరుమల,ఆగస్ట్13 (తెలుగురేఖ):**
బెంగళూరుకు చెందిన కేఎం శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని అలంకరించేందుకు రూ.25 లక్షల విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మి పతకాన్ని విరాళంగా అందించారు. ఈమేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు. బెంగళూరుకు చెందిన కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం తితిదే శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందజేశారు. ఈమేరకు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళంగా డీడీని అందజేశారు.

# పౌరసత్వం రాకుండానే సోనియాకు ఓటు

- ఓటర్ జాబితాలో పేరుపై కాంగ్రెస్ సమాధానమివ్వాలి
- భాజపా నేత అమిత్ మాలవీయ



**న్యూఢిల్లీ,ఆగస్ట్13( తెలుగురేఖ):**
భారత పౌరసత్వం లభించకముందే సోనియాకు ఓటర్ల జాబితాలో పేరు ఎలా వచ్చిందని బిజెపి ప్రశ్నించింది. దీనికి కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల్లో 'భారీ నేరపూరిత మోసానికి' పాల్పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. వాటిని కాషాయ పార్టీ తిప్పి కొట్టింది. ఎన్నికల్లో అవకతవకల గురించి భారీ ప్రసంగాలు, నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు– హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ అన్నారు. 'భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉంది.. అప్పటికి ఆమె ఇటాలియన్. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు– సోనియా గాంధీ పేరు కూడా చేర్చారు. ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యింది. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించింది. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని అమిత్ మాలవీయ ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు.. మంగళవారం 'మింతా దేవి' అనే మహిళా ఓటరు ఫొటోతో ఉన్న టీ–షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ చేసిన పని వల్ల మీడియా వాళ్లు తమ ఇంటికి వచ్చి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధిస్తున్నారని మింతా దేవి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా తమ ఫొటోలను ఎలా ముద్రిస్తారని మండిపడ్డారు. దీనిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. సాధారణ గృహిణికి సంబంధించిన వివరాలు, ఫొటోలను అనుమతి లేకుండా కాంగ్రెస్ నేతలు బయటకు ఎలా విడుదల చేశారని నిలదీశారు.

## సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం

- తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే - రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,ఆగస్ట్13( తెలుగురేఖ):**
వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు– పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు–వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు–వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

## ఐసిఐసిఐ బ్యాంక్ యూటర్న్

- కనీస నిల్వలపై నిర్ణయం వాపస్




**న్యూఢిల్లీ,ఆగస్ట్13( తెలుగురేఖ):**
ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ యూటర్న్ తీసుకుంది. రూ.50వేల కనీసం బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనపై వెనక్కి తగ్గింది. ఇటీవలి నిర్ణయంపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో తన నిర్ణయం మార్చుకుంది. ఈ మేరకు కనీస సగటు– బ్యాలెన్స్ మొత్తాలను సవరించింది. మెట్రో,అర్బన్ ఖాతాదారులు రూ.15,000 నెలవారీ సగటు– బ్యాలెన్స్ కలిగి ఉండాలని పేర్కొంది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో అయితే రూ.7,500 ఉండాలన్న నిబంధన విధించింది. గ్రామీణ ఖాతాదారులకు మాత్రం ఎప్పటిలానే రూ.2,500 సగటు మినిమమ్ బ్యాలెన్స్ ఉంచితే సరిపోతుందని పేర్కొంది. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ప్రభుత్వరంగ బ్యాంకులు పూర్తిగా ఎత్తివేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు ఇటీవల షాకిచ్చిన విషయం తెలిసిందే. పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తిస్తుందని స్పష్టంచేసింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీస నిల్వ పరిమితిని రూ.50 వేలకు పెంచేసింది. గతంలో ఈ మొత్తం రూ.10 వేలుగా ఉండేది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10 వేలకు సవరించింది. దీనిపై ఆర్‌బీఐ జోక్యం చేసుకోనప్పటికీ.. పౌరుల నుంచి మాత్రం పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఈ మొత్తాలను స్వల్పంగా సవరిస్తూ తాజా నిర్ణయం తీసుకుంది.

## రాజస్తాన్ రోడ్డు ప్రమాదంలో 11మంది దుర్మరణం

**జయపుర,ఆగస్ట్13( తెలుగురేఖ):**
రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు– చేసుకుంది. దౌసాలో జరిగిన ఈ దుర్ఘటనలో 11 మంది దుర్మరణం చెందారు. ఎనిమిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల్లో ఏడుగురు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. బాధితులంతా ఉత్తర్‌ప్రదేశ్‌లోని అస్రౌలి వాసులు. ఖాటూ శ్యామ్, సలాసర్ బాలాజీ ఆలయాలను సందర్శించుకుని పికప్ వ్యాన్‌లో యూపీలోని స్వస్థలం ఎటావాకు తిరుగుపయనమయ్యారు. బుధవారం తెల్లవారు జామున దౌసా సమీపంలోని మనోహర్‌పూర్ హైవేపై ట్రక్కును వీరు ప్రయాణిస్తున్న వ్యాన్ ఢీకొట్టడంతో దుర్ఘటన జరిగినట్లు– స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో మొత్తం 20 మంది ఉన్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు– తెలిపారు. ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితుల గ్రామం అస్రౌలిలో ఎక్కడ చూసిన విషాద చాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన 11మంది ఒకే ప్రమాదం మరణించడాన్ని వారంతా జీర్ణించుకోలేకపోతున్నారు. బంధువల ఆర్తనాదాలతో గ్రామం దద్దరిల్లుతోంది. బాధిత కుటు–ంబాలను ఆదుకుంటామని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు.

## ఖజానా దొంగల పట్టివేత

- మొత్తం ఆరుగురిని పట్టుకున్నట్లు సమాచారం

**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగతన చేసిన దోపిడీ దొంగలను పోలీసులు పట్టు–కున్నట్లు– సమాచారం. పటాన్ చెరువు సర్వీసు రోడ్ వెళ్తున్న ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. సంగారెడ్డి సమీపంలో మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖజానా జ్యువెలరీ షాపులో అభరణాలను ఆరుగురు దొంగలు ఎత్తుకొని రెండు బైక్ లపై పారిపోతుండగా పోలీసులు పట్టు–కున్నారు. ముఖానికి మాస్కు, తలపై క్యాపు, చేతులకు గ్లౌజులు వేసుకొని వెళ్తుండగా పోలీసులు పట్టు–కున్నారు. దొంగతనం చేసిన బైక్ లనే దోపిడీకి వాడినట్లు–గా పోలీసులు గుర్తించారు. మంగళవారు పది గంటల సమయంలో చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో (ఔరశశిశ ఓ।÷బ్ౖ।÷గ్గ।÷సా) దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తుపాకులతో సిబ్బందిని బెదిరించి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే.

## కొలిక్కిరానీ సినీ కార్మికుల సమస్య

- ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
సినీకార్మికుల వేతనాల పెంపు అంశం ఇంకా కొలిక్కి రాలేదని నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. నిర్మాతలు, ఫెడరేషన్ నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, మరో రెండు, మూడు సార్లు చర్చలు జరగాల్సి ఉందన్నారు. పని విధానాలకు అంగీకరిస్తే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సుముఖంగా ఉన్నట్లు– చెప్పారు. వేతనాలు పెంచాలని గత కొద్దిరోజులుగా ఫెడరేషన్ వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నిర్మాతల నుంచి కొన్ని షరతులు ఉన్నాయి. ముఖ్యంగా 2018, 2022లలో జరిగిన అగ్రిమెంట్స్‌లో ఉన్న రెండు షరతులను వాళ్లు అమలు చేయడం లేదు. ముందు వాటిని ఒప్పుకోవాలి. వీటితో పాటు– మరో రెండు షరతులు కూడా ఉన్నాయి. ఇదే విషయాన్ని ఛాంబర్ ద్వారా వాళ్ల దృష్టికి తీసుకొచ్చాం. వాటిపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటే, వేతనాలు పెంచడానికి నిర్మాతలు సిద్ధంగా ఉన్నాం. రూ.2వేలు కన్నా తక్కువ వేతనం తీసుకునే వారికి ఒక పర్సంటేజీ ఆఫర్ చేస్తున్నాం. దాని కన్నా ఎక్కువ వేతనం తీసుకునే వాళ్లకు మరొక పర్సంటేజీ ఇవ్వాలని ప్రతిపాదించాం. ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్‌లతో మాట్లాడుకుని వస్తే, దీనిని పరిష్కరిస్తాం. దాదాపు నాలుగు గంటల పాటు– జరిగిన సమావేశంలో అన్ని అంశాలను చర్చించాం. ప్రస్తుతం సానుకూల ధోరణిలో చర్చలు జరుగుతున్నాయని దిల్‌రాజు తెలిపారు.

## ఎమ్మెల్సీలపై సుప్రీం తీర్పు చెంపపెట్టు

- కాంగ్రెస్, బిజెపిలకు ఇదో గుణపాఠం కావాలి: కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతించారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు– బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని విమర్శించారు. గతంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడ్డారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ ప్రక్రియ పెండింగ్‌లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫార్సు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ గతంలో నామినేట్ చేసిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్టబయలైందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేని ఈ రెండు ఢిల్లీ పార్టీల అప్రజాస్వామిక విధానాలు ఎంతమాత్రం సాగనివ్వమని చాటిచెప్పిన న్యాయవ్యవస్థకు బీఆర్ఎస్ పక్షాన శిరస్సు వంచి సలాం చేస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

## సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

రాజ్యాంగ రక్షణకే తమ పోరాటం అన్న దాసోజు



**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరిండాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్వాగతించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసే వారికి ఇదో హెచ్చరిక అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు– పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు– వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి విచారణ జరగనుందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పుబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు.

## నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు– ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు.79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4–0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు– చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు–న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.

## బెట్టింగ్ యాప్ కేసు

- ఇడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి



**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సినీ నటి మంచు లక్ష్మి బుధవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు విచారణకు వచ్చిన మంచు లక్ష్మిని అధికారులు సుమారు మూడున్నర గంటల పాటు– విచారించారు. విచారణ అనంతరం మంచు లక్ష్మి మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి తీసుకున్న పారితోషకం గురించి ఇడి అధికారుల ఆరా తీసినట్లు– తెలిసింది. ఇడి అధికారులకు మంచు లక్ష్మి తన బ్యాంకు ఖాతాల వివరాలను అందచేసినట్లు– సమాచారం. కాగా, మంచు లక్ష్మి వైఓఎల్ఓ 247 అనే బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేశారు. కాగా, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేశారని సినీ నటు–లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లపై రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 29 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్(ఇసిఐఆర్) రిజిస్టర్ చేసింది. ఈ క్రమంలో వరుసగా సినీ నటులను విచారిస్తోంది. ఈ కేసులో ఇడి మరికొంత మందికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది.

## మీరు దాడి చేస్తే..బ్రహ్మోస్‌తో జవాబుచెబుతాం

- పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ ఓవైసీ



**హైదరాబాద్, ఆగస్ట్13(తెలుగురేఖ):**
తాము సింధూ జలాల కోసం ఎంత వరకైనా పోరాడతామన్న పాక్ ప్రధాని వ్యాఖ్యలపై హైదరాబాద్ ఎంపిఓవైసీ ఘాటుగా స్పందించారు. ఈ హెచ్చరికలపై తాజాగా హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అర్థంలేని మాటలు మాట్లాడొదంటూ ఫైర్ అయ్యారు. మీరు కయ్యానికి కాలు దువ్వితే మేము ఏం ఖాళీగా కూర్చొము అని సమాధానం ఇచ్చారు. మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయి. పాక్ ప్రధాని ఇలాంటి చెత్తమాటలు మాట్లాడటం మానుకోవాలంటూ హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు భారత్ విషయంలో ఎంతమాత్రం పనిచేయవని స్పష్టం చేశారు. ఇక చాలు అయ్యిందేదో అయిపోయిందని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గతంలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ 'అణు' హెచ్చరికలు చేయడాన్ని కూడా ఒవైసీ తిప్పికొట్టారు. భారత్ విషయంలో ఆయన మాట్లాడిన మాటలు, వాడిన పదజాలం గర్హనీయమని అన్నారు. అమెరికా వేదిక నుంచి ఆయన ఈ మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

## రాహుల్‌పైనా మీ విమర్శలు

- జగన్ తీరుపై మండిపడ్డ చామల



**హైదరాబాద్,ఆగస్ట్13( తెలుగురేఖ):**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పై వైకాపా అధ్యక్షుడు జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై చామల స్పందించారు. ఏపీ ఎన్నికలపై రాహుల్ మాట్లాడలేదనడం సరికాదు. చంద్రబాబు, రేవంత్ వల్లే రాహుల్ మాట్లాడలేదని జగన్ అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా ఆయన ఆలోచనా విధానం మారలేదు. ఏపీలో తప్పులు జరిగితే ఈసీ, మోదీని విమర్శించండి. వారిని తప్పుపట్టకుండా రాహుల్‌ను విమర్శించడమేంటి?విజయవాడ ధర్నాలో రాహుల్‌తో కలిసి జగన్ పాల్గొనాలని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

Printed and Published by V. SHANKARA SHARMA, Published at 2-10-18, MUKARAMPURA, KARIMNAGAR-505001, RNI No. TELTEL/2010/31853, Editor: Eldi Ravinder, telugurekha1984@gmail.com, 9963197573.